


# క్రొత్త పొంపు

శ్రీ పి. నరసింహమూర్తి

వెన్నెల్లో పిల్లల్ని కూర్చోబెట్టుకుని కథ చెప్తున్నది నాయనమ్మ

"ఒకనాడు గురువు శిష్యుడి నడిగాడు 'స్వామీ మన మింతకాలం ముక్తికోసం తపస్సు చేస్తున్నాం కైవల్యం పొందే ముందు ఒక్కసారి నరకం ఎలా వుంటుందో చూసిరావాలని వుంది అనుగ్రహిస్తారా" 'సరే ఒక్క పూటకు అనుమతి యిస్తున్నాను ఈ అంజనం కళ్ళకు రాచుకో కోరుకున్న చోటికి పోగలవు వెంటనే తిరిగిరా లేకపోతే శాశ్వతంగా నీకదే ప్రాప్తమవుతుంది' అని చెప్పారు గురువు శిష్యుడితో 'ఒక్కపూట నరక' 'ఒక్క పూట నరక' అనుకుంటూ శిష్యుడా అంజనం కళ్ళకు రాచుకున్నాడు —

ఇంతలో బయట కారు హారన్ వినిపించింది నాయనమ్మ ఒడిలో కూర్చున్న చిట్టి గాభరాగా లేచి

'నాయనమ్మా ఇదె మన కారు హారనే నాన్న వస్తున్నాడు ఇక్కడె కూర్చుంటే కోప్పడతాడు పై మేడమీదికి పోదాం రారాదూ' అన్నాడు

'నే నిప్పుడు ఎక్కలేను నాయనా వినవసుతే నాన్న' అన్నది నాయనమ్మ పిల్లవాడి చేయి వదులుకుని

'నే నుండగ బాబూ, అమ్మదగ్గర కెళతాను' అని చిట్టి అమ్మదగ్గర కెళ్ళాక

శాంత అక్కడే పిట్టగోడ వానుకుని ఎదురుగావున్న మైదానంలోకి చూస్తూ నుంచున్నది చిట్టి అబ్బాయ్ వెళ్ళగానే చూపు మైదానంనుంచి మరల్చుకుంటూ కళ్ళు నిముడుతూ దగరగా తీసుకుంది చిట్టి కాళ్ళకు ఎటుకుని నిల్చుని తల్లికొంగులో ముఖం దాచుకున్నాడు వెంటనే తలెత్తి అమ్మ ముఖంలోకి చూచాడు గుమ్మంలో లోపలికి వస్తున్న కారులైట్ల కిరణాలామె ముఖం మీద పడ్డాయి క్షణంసేపు అమ్మ చెక్కిళ్ళ మీద, కన్నీటిబిందువులు చూచి

'అమ్మా ఏడుస్తున్నావా' అన్నాడు చిన్నగా

శాంత వంగి కుర్రాణ్ణి ఆప్యాయంగా ముద్దు పెట్టుకుని

'లేదు నాన్నా' అని నవ్వుతూ చేతుల్లోకి తీసుకుంది

క్రింద మూర్తి లోపలికి వచ్చి పెద్ద పులిలా అరుస్తున్నాడు ఒక్కొక్క కేకకు యిల్లంతా ప్రతిధ్వనిస్తోంది

'ఎవరూ లేరా యింట్లో'

'అమ్మగారు పైనున్నారు బాబూ' అంటున్నాడు జవాను

'ఎప్పుడూ పైన లగలబడకపోతే క్రింద వుండరాదూ'

శాంత అలాగే చిట్టి నెత్తుకుని శూన్యంలోకి చూస్తున్నది నాయనమ్మ పిల్లలకు కథ చెబుతూనే వున్నది

చంద్రుడు ఆకాశంలో పైకి ఎక్కుతున్నకొద్దీ మైదాన ఆకాశపుటంచుల్లోకి జరిగిపోతోంది పచ్చగడ్డి ప్రతిఫలించే మసక వెన్నెల్లో స్వరూపాలు స్పష్టంగా ఆనవాలు కట్టటానికి వీలులేకుండా వుంది

'ఎన్నిసార్లు చెప్పాను ఈ పెకవ సేఫ్టీవర్సు టేబిల్ మీద పెట్టవద్దని' అంటున్నాడు మూర్తి

'అమ్మగారు పెట్టమన్నారు బాబూ' అన్నాడు జవాను

'అమ్మగారు గది తెచ్చి యింట్లో చల్లముంచారు చేస్తావా బుది పురమాయించ నక్కరా?'

టకటక బూట్లు చప్పుడు చేసుకుంటూ పైకి వచ్చాడు మూర్తి లైటు వేస్తూ

'లైటు వేసుకుంటే యేం? సంగారించుకుని పిట్టగోడదగ్గర నుంచుని చూడటానికి తీరికగాని అవసరమయిన పనులకెక్కడ తీరికవుంటుంది' అన్నాడు తన దుస్తులు మార్చుకోటానికి ప్రక్క గదిలోకి వెళ్ళిపోయాడు

శాంత కళ్ళల్లో విసుక్రదం యిమిడిపోయి


(4 వ పేజీ చూడండి)

ప్రాముఖ్యం బాగా పెరుగుతుంది. అట్లాగే ఒక పాత్ర ఒకమాట అన్న తరవాత, దాని ఫలితంగా ఇంకో పాత్రగాని ఆ పాత్రేగాని ఏదైనా చైతన్యం ప్రదర్శించాలంటే మధ్య ఎంత టైము ఇవ్వాలో సరిగా నిర్ణయించాలి. ఇటువంటి సమస్యలన్నిటినీ కలిపి స్థూలంగా "టైమింగ్" అనవచ్చు. ఒకే షాట్‌లో నటుడు "టైమింగ్" పొరపాటు చేస్తేగాని రెండుషాట్ల మధ్య ఎడిటర్ పొరపాటు చేస్తేగాని అది సరిచేయవలసిన భారం డైరెక్టరుది.

డైరెక్టరు చేతిలో ఉన్న "మోతాదు" "టైమింగ్" నిర్ణయాలు రెండూ రసోత్పత్తికి ప్రాణంలాటివి. స్టేజినాటకాలు కూడా వీటి ఆధారంతోనే రక్తి కడతాయి. అందుచేత వాటికి కూడా సరిఅయిన డైరెక్టరంటూ న్యాయంగా ఉండాలి. అయితే స్టేజిమీద నడిచే నాటకంలో ఈ అంశాలు రిహార్సల్సులో భద్రపడతాయి. నాటక ప్రదర్శనంలో డైరెక్టరు స్వయంగా జోక్యం కలిగించుకోలేడు కనక డైరెక్టరు నిర్ణయాను అమలుచేసే భారం పూర్తిగా నటులపై ఉంటుంది. సినిమాలో అట్లా కాదు. నాటక ప్రదర్శనలో జరిగిన తప్పులు మరొక ప్రదర్శనంలో సరిదిద్దుకోవలసిందే. సినిమాలో తప్పులు జరగటానికే వీలులేదు. ప్రతిషాటూ సరిగావస్తేనే మరొక షాటుకు పోవటం.

డైరెక్టరు చేతిలో ఉండే ఈ శిల్పం సద్వినియోగమవుతుందా దుర్వినియోగమవుతుందా అన్నది డైరెక్టరు కళాభిమానంపై ఆధారపడుతుంది. డైరెక్టర్ హిచ్‌కాక్‌ను "మాస్టర్ ఆఫ్ సస్పెన్స్" అంటారు. కథలో ఉన్న "సస్పెన్స్" కన్న పదిరెట్లు టెక్నిక్‌లో తీసుకురాగలడు హిచ్‌కాక్. ఈ విషయంలో ఆయన ఔచిత్యాన్ని కూడా దాటి చాలా దూరం వెళ్లి ప్రేక్షకుల నరాలకు అవసరమైన పని కల్పిస్తాడు. ఇది నిజమైన కళాకారుడి లక్షణం కాదు. హిచ్‌కాక్ ఆరాధించేది బజారుకు పనికివచ్చే శిల్పం.

కళాభిమానం గల డైరెక్టరు తన శిల్పాన్ని అభ్యుదయ భావాలను ప్రేక్షకులపై పంపకం చేయడానికి జీవితం తాలూకు సరిఅయిన విలువలు ప్రేక్షకులకు అందజేస్తాడు. మానవ జీవితంలో ఉన్న క్రౌర్యమూ దైన్యమూ కుట్రా కుస్తీ ఔదార్యమూ ప్రేమా ఆగ్రహమూ స్వార్థ ఆవేశాలు మొదలైనవి సినిమా కథకుడు పాత్రల సంభాషణల ద్వారానూ, చేతల ద్వారానూ ప్రదర్శిస్తే యోగ్యతగల డైరెక్టరు వాటిని తన శిల్పంద్వారా ఎంతో మెరుగు పెట్టే అవకాశం ఉంది. అటువంటి అవకాశాన్ని వినియోగించుకొని సినిమా ప్రేక్షకుల అభిరుచి విలువలను మార్చగలిగినవాడే సరిఅయిన డైరెక్టరు ★



ప్రకాశ్ ప్రొడక్షన్సువారి 'దీక్ష'లో నాగగోపాల్

# సినిమా వార్తలు

## "గాంధీ జీవితం"

గేబ్రియల్ పాస్కల్ "గాంధీ జీవితం" చిత్రంగా తీయబోతున్నాడు బెర్నార్డ్‌షా నాటకాలు చిత్రాలుతీసి ప్రసిద్ధి కెక్కిన గేబ్రియల్ పాస్కల్ ఇప్పుడు హాలీవుడ్‌లో ఆర్ కే జి రేడియో సంస్థతో చేరి పనిచేస్తున్నాడు

1952 ఆఖరుకు "గాంధీ జీవితం విడుదల అవుతుంది ఈ చిత్రాన్ని ఇండియాలో తయారుచెయడానికి గల అవకాశాలను పరిశీలించేందుకుగాను పాస్కల్ 1950 లో ఇండియాకు వచ్చి 8 మాసాలపాటు ఇక్కడ తిరిగాడు ఒక మాసం క్రితం గిజా హెర్గ్ జెగ్ అనే సినిమా రచయిత ఇండియాకు వచ్చాడు ఈయన ఇక్కడ చిత్రనిర్మాణ ఏర్పాట్లుచేసి ట్రీట్మెంట్ తయారు చేస్తాడు

ఈ చిత్రంతీసే ఉద్దేశ్యంతో పాస్కల్ ఏ గాదికిందటనే తన ఆలోచనను భారత ప్రధాని నెహ్రూకూ గాంధీజీ కుమారుడైన దేవదాసు గాంధీకీ తదితరులకూ తెలియ జేశాడు విన్సెంట్ షియాక్ రచించిన 'లీడ్ కైండ్లీ లైట్' అన్న పుస్తకం తాలూకు ప్రపంచ సినిమాహక్కులు కొనేశాడు కాని చిత్రానికి స్క్రిప్టు రాయుకునేటప్పుడు మరొక విషయం స్పష్టమయిందట అదేమిటంటే 'ఆత్మకథ', 'దక్షిణాఫ్రికా సత్యాగ్రహము" అనే గాంధీ రచనల సహాయం లేకుండా ఈ చిత్రం తయారు కాదని! ఆ కారణంచేత నవజీవన ట్రస్టువారివద్దనుండి పాస్కల్ ప్రతినిధి ఈపుస్తకాల హక్కులుకూడా కొన్నాడు గాంధీరచన లన్నిటి హక్కులూ గాంధీ నిర్యాణానంతరం నవజీవన ట్రస్టుకు సంక్రమించాయి

ఈచిత్రం మీద వచ్చే లాభాలలో కొంతభాగం నవజీవన ట్రస్టుకు పోతుంది కొంతభాగం గాంధీస్మారక నిధికికూడా ఇవ్వబడుతుంది

చిత్ర నిర్మాణానికి కావలిసిన ఏర్పాట్లు సాగించడానికి గాను బొంబాయిలో కార్యాలయం ఏర్పడుతుంది చిత్ర నిర్మాణంలో కొందరు భారతీయుల సహాయంకూడా తీసుకోబడుతుంది 1952 మేనెల లోగా చిత్రం షూటింగు ప్రారంభమవుతుంది ఇండియాలో ఆరు మాసాలపాటూ దక్షిణాఫ్రికాలో రెండు మాసాలపాటూ షూటింగు జరుగుతుందని భావిస్తున్నారు

"ఇతర దేశాలకన్న అమెరికాకు గాంధీ చిత్రం ఎక్కువగా అవసరం అక్కడ ఆయుధ నిర్మాణపోటీ జోరుగా ఉన్నది ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితినిబట్టి కూడా గాంధీచిత్రం అత్యవసరం గాంధీజీ సందేశం ఒక జాతికీ దేశానికీ చెందినది కాదు మానవజాతి కంతకూ చెందినది ఈ సందేశం భారతీయులకన్న అమెరికనులకు ముఖ్యమైనది అందుచేతనే ఈ చిత్రంకొరకు అమెరికా ఆత్రంగా వేచిఉన్నది అని గేబ్రియల్ పాస్కల్ ప్రతినిధి భారతీయ పత్రికా విలేఖరులతో అన్నాడు

ఈచిత్రంలో ఎవరు పాత్రధారణ చేసేదీ ఇంకా ఖచ్చితంగా నిర్ణయం కాలేదు కాని నెహ్రూ పాత్ర చల్స్ బోయర్ ధరించ వచ్చునని తెలుస్తున్నది సీనేరియో రాయటానికి ప్రసిద్ధనాటక సినిమా రచయిత విలియమ్ సారోయాన్ నియోగించబడ్డాడు

ఈ చిత్రాన్ని గేబ్రియల్ పాస్కల్ తీస్తున్నందుకు సంతోషించాలి సామాన్యంగా చిత్రనిర్మాతలు వ్యాపారదృష్టికి ప్రాముఖ్యం ఇచ్చి విషయంపట్ల బాధ్యతారహితంగా ప్రవర్తిస్తారు పాస్కల్ ఈ విషయంలో జార్జి బెర్నార్డుషాను తృప్తిపరచిన ఏకైక ప్రొడ్యూసరు అదీగాక జార్జి బెర్నార్డుషా గాంధీని ఆరాధించినవారిలో ఒకడు పాస్కల్ షాను ఆరాధించిన వాడు అందుచేత పాస్కల్ చేతిలో పడిన గాంధీ జీవితం చాలా ఉదాత్తంగా తయారయే అవకాశం ఉంది

## "స్త్రీ సాహసం"

వినోదావారి "స్త్రీ సాహసం ఆగస్టు 9 నుంచీ 25 కేంద్రాలలో విడుదల కానున్నట్టు తెలుస్తున్నది

## "పాతాళ భైరవి"

విడుదల అయిన అనేక కేంద్రాలలో అతి వైభవంగా శతదినోత్సవాలు జరిపించుకున్న విజయావారి 'పాతాళ భైరవి,' కొన్ని కేంద్రాలలో రజతోత్సవాలు (25 వ వారం) జరుపుకోవటం రూఢి అని తెలుస్తున్నది

## మాయలమారి

ఈ యేడు విజయవంతంగా నడిచిన చిత్రాల జాబితాలో అశ్వనీవారి "మాయలమారి' కూడా స్థానం సంపాదించుకుంటుంది దీని వెనుకగా విడుదల అవుతుందనుకున్న 'స్త్రీ సాహసం" ఇది నడుస్తుండగానే విడుదల చేయవలసి వచ్చింది



వినోదావారి "స్త్రీ సాహసం"లో అంజలీదేవి

## వాహినీవారి "మల్లీశ్వరి"

'మల్లీశ్వరి షూటింగు పూర్తి అయిపోయింది దీనిలో అనేక ప్రత్యేకాకర్షణలున్నాయి భానుమతి, ఎన్ టి రామారావులు మొదలు గాగల తారాగణం, శేఖర్ నిర్మించిన సెట్టింగులూ రాజేశ్వరరావు సంగీతమూ కృష్ణశాస్త్రి మాటలూ, పాటలూ బి ఎన్ రెడ్డి దర్శకత్వమూగల ఈ చిత్రంకోసం సినిమాప్రేక్షకులు ఆశతో ఎదురు చూడటంలో ఆశ్చర్యం ఉండదు

★


## రు 100 బహుమానం

(గవర్నమెంటు రిజిష్టర్డు)

తెల్ల వెంట్రుకలను అంత మొందించండి రంగులు వాడకండి మా ఆయుర్వేద సువాసన 'సంట్రిల్ మోహని ఆయిల్' 60 ఏళ్లదాకా నల్లగా ఉంచును ఇది మీ దృష్టిని వృద్ధిపరచి తల నొప్పిని కుదర్చుతుంది కొన్ని వెంట్రుకలు తెల్లబడితే రూ 2-8 0తో ఒక సీసా (మూడు ఒకసారి 6-8 0) కొనండి హెచ్చుగ తెల్లబడితే 3 8 0 (మూడు ఒకసారి 9 0 0) తలంతా తెల్లబడితే రు 5 0 0 (మూడు ఒకసారి రు 12) కొనండి ఇది అబద్ధమని ఋజువుచేసిన వారికి రు 100 బహుమానం పూర్ణ విశ్వాసానికి అణాన్నర సాంపు పంపి గ్యారంటీ తీసుకొనండి

**Bharat Kalyan Aushadhalaya**

Po t Bag No 6725 Calcutta (A P)